RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG
మన సాక్షి
గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 28 అక్టోబర్ 2024 Digital Edition

## నాణ్యతలో రాజీ లేదు..



మన సాక్షి గొంతుక డెస్క్ ఉపాధి హామీ పనులు నాణ్యతలో రాజీ వద్దని.. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలని.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు వచ్చాయన్నారు. వాటిని సక్రమంగా, పారదర్శకంగా సద్వినియోగం చేయాలని డిప్యూటీ

సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. 2024 –25 సంవత్సరంలో సిమెంట్ రోడ్లు 3,000 కిలోమీటర్లు, బీటీ రోడ్లు 500 కిలోమీటర్లు, గోకులాలు 22,525, 25,000, 30,000 2 సంబంధించి నీటి సంరక్షణ కందకాలు ఏర్పాటు చేయాలన్నారు. వాటి పనులు పల్లె పండుగ నుంచి మొదలు కావాలన్నారు. ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టే పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేయాలన్నారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలన్నారు. పనులు ఏ దశలో ఉన్నాయో కూడా ప్రజలకు తెలియచేస్తేనే పారదర్శకత ఉంటుందన్నారు. గత పాలకుల మాదిరి పంచాయతీలకు దక్కాల్సిన నిధులను పక్కదారి పట్టడం లేదు అని ప్రజలకు తెలపాలన్నారు. సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డుల ద్వారా కూడా ఏ పంచాయతీకి ఎంత నిధులు అందాయో, వాటి ద్వారా చేస్తున్న పనులు ఏమిటో కూడా ప్రజలకు వివరించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభల నిర్వహణ, పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా పనుల ప్రారంభం జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. మనం చేపట్టిన అభివృద్ధి పనులను సైతం నాణ్యంగా పూర్తి చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

## ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం...



మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగింది. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగుతోంది. శాన్ ఫ్రాన్సిస్కోలోని ప్రఖ్యాత డేటా సేవల సంస్థ ఈక్వెనెక్స్ డేటా సెంటర్ గ్లోబల్ ఎండీ కౌషిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్ సేల్స్ ఇంజినీర్ రాబర్ట్ ఎలెన్లతో లోకేశ్ భేటీ అయ్యారు. తమ కంపెనీ అందిస్తున్న డేటా సేవలు, కార్యకలాపాలను సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 260కి పైగా ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్స్చేంజి డేటాసెంటర్ల నెట్ వర్క్ కలిగి ఉందని వివరించారు. ఆంధ్రప్రదేశ్లో డేటా సెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీలో పవర్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలతో పాటు మెరుగైన ప్రోత్సాహకాలను కూడా సీఎం చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. భారత్లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఆంధ్రప్రదేశ్లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈక్వెనెక్స్ ముందుకు వస్తే తాము అన్నివిధాలా సహకారాలు అందిస్తామన్నారు.

## దీపావళికి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు

మన సాక్షి గొంతుక డెస్క్ దీపావళి పర్వదిన కానుకగా ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీపావళి రోజు అమావాస్య కాబట్టి.. ఆ తర్వాత మంచిరోజు చూసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ గృహాలను నిర్మించనున్నట్లు తెలిపారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి బహు పేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివారం దాదాపు నాలుగు గంటలకు పైగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 31లోగా దీపావళి పండగకు ముందే.. తాను చెప్పిన బాంబు పేలుతుందని పొంగులేటి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భూముల కేటాయింపుపై వస్తున్న ప్రచారంపై స్పందిస్తూపెండింగ్లో ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాలు సంతోషంగా స్వీకరించాలి. ఆర్థిక పరిస్థితి కుదుటపడగానే అన్నీ క్లియర్ చేస్తాం. 317 జీవో, 46 జీవోలపై సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. స్థానికత అంశం రాష్ట్రపతి పరిధిలో ఉన్నందున న్యాయసలహా తీసుకొని అసెంబ్లీలో చర్చించి ముందుకు వెళ్లాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. నవంబరు 30 వరకూ రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి చేయాలి. నవంబరు 4 నుంచి 19 వరకూ రాష్ట్రమంతటా ఇంటింటి సర్వే చేపట్టాలి. దాదాపు 80వేల ఎన్యూమరేటర్లను సర్వే విధులకు డిప్యూట్ చేస్తారు. వారికి త్వరలో శిక్షణ ఇస్తారు. సోమవారం నుంచి జిల్లా కలెక్టర్ల సమావేశంతో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఒక్కో ఎన్యూమరేటర్ నిర్ణీత గడువు లోగా 150 ఇళ్ల నుంచి వివరాలు సేకరిస్తారు. దీనికి సంబంధించిన విధి విధానాలను, ప్రశ్నావళిని క్యాబినెట్ ఆమోదించింది. సమగ్ర సమాచారాన్ని సేకరించబోతున్నాం.



## డ్వాక్రా మహిళలకు బస్సులు

మన సాక్షి గొంతుక డెస్క్ మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్ను ఆయన ప్రారంభించిమాట్లాడారు. మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. వాళ్లకు రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నాం. మరికొద్ది రోజుల్లో డ్వాక్రా మహిళలు బస్సు యజమానులుగా మారతారు. వాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయిస్తాం. ఆ వాహనాలను ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తాం. మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. వడ్డీ లేని రుణాల పంపిణీని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి” అని భట్టి విక్రమార్క తెలిపారు.



## చేతివృత్తులను ప్రోత్సహిస్తాం..

మన సాక్షి గొంతుక డెస్క్

సమాజంలో చేతివృత్తులు కనుమరుగవుతున్న నేపథ్యంలో వారికి ప్రధాని మోదీ ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంకుబండ్లో రూ. 26 లక్షల వ్యయంతో దోబిఘాట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేంద్ర మంత్రి భూమి పూజ చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న క్రమంలోనూ చేతివృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటికి గ్రామాల్లో అనేక వర్గాల ప్రజలు ఒక కుటుంబంలా జీవనం కొనసాగిస్తున్నారని, చేతివృత్తులను ఆదుకోవడం కోసం ప్రధాని మోదీ ముద్ర యోజన, స్వనిధి, విశ్వకర్మ యోజన పేరుతో చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విశ్వకర్మ యోజన కింద కేంద్రప్రభుత్వం కోట్లాది మంది ప్రజలకు నైపుణ్య శిక్షణ, పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వేలాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు అందించడంతోపాటు ఆర్థిక సాయం కూడా అందజేస్తామన్నారు.



## సదర్ అంటే యాదవుల ఖదర్..



మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని, నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా అని, ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా అన్నారు రేవంత్ రెడ్డి. సదర్ అంటే యాదవుల ఖదర్ అని, సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలన్నారు. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపించామని, రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారని, ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'మురికి కూపంగా మారిన మూసీకిపునరుజ్జీవం కల్పిద్దాం.. ఈ నగరం అభివృద్ధి చేయడానికియాదవ సోదరులు అండగా నిలబడండి.. ఏ శక్తులు అడొచ్చినానగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యతకాంగ్రెస్ ది. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవనప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం. యాదవ సోదరులుఅవాకాశాలను అందిపుచ్చుకోవాలి..

## జగన్ కి అద్దంలో చంద్రబాబే కనబడుతున్నడా..



మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్ఆర్ మరణానంతరం చార్జిషీట్లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కాదా? అని విజయసాయిరెడ్డిని నిలదీశారు. కేసుల నుంచి బయట పడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? అలా చేయకపోతే జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే, మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్ళీ తన స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు జగన్ కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అద్దంలో చూసుకుంటే.. వైఎస్ జగన్కి చంద్రబాబే కనిపిస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు కళ్లల్లో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండింగ్ను ఫాలో అవ్వడానికో.. ఆయన్ని ఇంప్రెస్ చేయడానికో.. పని చేయాల్సిన అవసరం వైఎస్ఆర్ బిడ్డనైన తనకు లేదని. ఎన్నటికీ రాదని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఆస్తి వివాదం నేపథ్యంలో సోదరుడు వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య లేఖాస్త్రాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మధ్యలో స్పందించిన వైసీపీ సీనియర్ నేత, ఎంపీ విజయసాయి రెడ్డికి షర్మిల్ ఇవాళ (ఆదివారం) గట్టి కౌంటర్ ఇచ్చారు. “మీరు చదివింది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా?” అంటూ విజయసాయిరెడ్డిని ఆమె ప్రశ్నించారు. ఇక వైఎస్ఆర్ మృతికి కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ కారణం కాదని షర్మిల అన్నారు. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వైఎస్ఆర్ తీసుకొచ్చారని అన్నా అలాంటి బంగారు బాతును ఎవరు చంపుకోరన్నారు.

# మేడారం అడవుల్లో ప్రకృతి అటవీ విపత్తు ప్రదేశ పరిశీలన

## పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ములుగు: జిల్లాలోని సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భారీ అటవీ విపత్తు జరిగిన ప్రదేశాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు జి.సంజీవ,గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లతో కలిసి సందర్శించారు.గత కొన్ని రోజుల క్రితం మేడారం తాడ్వాయి రహదారికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవి ప్రాంతంలో భారీ వర్షాలతో,సుడిగాలుల ప్రభావంతో సుమారుగా 600 ఎకరాల్లో రమారమి 70 వేల చెట్లు వేర్లతో సహా పెకలించుకుని నేలమట్టమయ్యాయి.భారీ వృక్షాలు ఈ విధంగా నేలమట్టమవడం ఇది మొదటిసారని స్థానికులు చెప్పుకొచ్చారు.దీంతో భారీ అటవీ ప్రళయంతో బీభత్సవం జరిగిందని అన్నారు. ఆ సమయంలో రహదారిపై రాకపోకలు ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసాల వల్లనే ఇలాంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఇలాంటి సంఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.ములుగు జిల్లాలో చాలాచోట్ల అడవులను నరకడంతో పాటు నదులలోని ఇసుకను తరలించడం కూడా భూగర్భ ప్రళయాలకు తావిచ్చే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రకృతికి విరుద్ధంగా ఏ పని చేసినా అంతే స్థాయిలో అనర్థాలు ఎదురవుతాయని అన్నారు.అటవీ బచావో పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేసి ములుగు ప్రాంతంలో ఉన్న అడవులను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల నాయకులు శ్రీను,వినోద్,అనిల్ కుమార్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం గుడిపేట గ్రామానికి చెందిన కుసుమ రాము రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారి ఖర్చుల నిమిత్తం దాతలు అందించిన 51302/- యాభై ఒక వేయి మూడు వందల రెండు రూపాయలు ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. స్పందించి సహాయం చేసిన వడ్డేపల్లి శ్రీనివాస్, లక్ష్మీ ఏజన్సీస్ పూడూరు (ఐత మహేష్, కుసుమ గణేష్) మరియు స్పందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా వెంకటి కుటుంబం సభ్యులు ధన్యవాదములు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని రైతులు వారు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను మోసం చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా మన సాక్షి గొంతుకవనపర్తి జిల్లా పట్టణంలో నందిల్స్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోకారి నీవు అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్ బాలు పలికారి తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు